

నేటి నుంచి జాతీయస్థాయి టెన్నిస్ పోటీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక లిటరరీ అసోసియేషన్‌లో ఈ నెల 10 నుండి 14వ తేదీ వరకు ఐదు రోజులపాటు ఆలిండియా సీనియర్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రాజా సూరిబాబు రాజు, రావు ప్రభాకరరావు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ 35 ప్లస్, 45 ప్లస్, 55 ప్లస్, 65 ప్లస్, 70 ప్లస్ విభాగాల్లో ఈ పోటీలు నిర్వహిస్తారన్నారు. విజేతలకు జిసిఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గుణ్ణం చంద్రమౌళి, శ్రీ గిరిజ పవర్ ప్లాంట్ వైస్ చైర్మన్ సివిఎస్ఎస్.రఘురామరాజు ప్రైజ్ మనీ అందజేస్తారని తెలిపారు.

అంగన్‌వాడీ వర్కర్ మరణంపై నిరసనలు

కోరుకొండ ఐసిడిఎస్ పరిధిలో అంగన్‌వాడీ వర్కర్ సుబ్బలక్ష్మి హఠాత్ మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ శుక్రవారం పలుచోట్ల అంగన్‌వాడీలు నిరసనలు చేపట్టారు. ఉన్నతాధికారులు వస్తున్నారంటూ అధికారులు హడావిడి చేయడం వల్లే ఆమె గుండెపోటుతో మరణించారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ రాజీవ్ గృహకల్ప ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిడిపిఒకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు టి.నీరజ, ఎంకె జ్యోతి మాట్లాడుతూ ఫుడ్ కమిషనర్ వస్తున్నారని క్రింది స్థాయిలో అధికారుల హడావిడి చేయడం వల్లనే సుబ్బలక్ష్మి గుండె పోటుతో మరణించారన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు వ్యవహరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కార్యకర్తలు ఆయేషా బేగం, సిహెచ్.రమ, ఎండి బీబీ, సుఫియాబేగం, వి.రమాదేవి, పర్వీన్, విజయ, వరలక్ష్మి, దీప్తి, రాధ పాల్గొన్నారు. పిఠాపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. యూనియన్ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు డి పద్మావతి, సిహెచ్ రమాప్రభ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఫుడ్ కమిటీ విజిట్ పేరుతో అంగన్‌వాడీలపై తీవ్రమైన ఒత్తిడి తీసుకొస్తోందని విమర్శించారు. అనంతరం తహశీల్దార్ పి.త్రినాథరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయశాంత, తులసిదేవి, సత్యవతి, వెంకటలక్ష్మి, అన్నపూర్ణ, కమలారాణి, సత్యవతి, ప్రజావాణి, అమ్మాజీ, భవాని, నాగగిరిజ, అమల, ప్రశాంతి, గౌరీ, నళిని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కె.చిన్న తదితరులు పాల్గొన్నారు. **కోటనందూరు** తుని రూరల్, అర్బన్ సిడిపిఒ కార్యాలయాల వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఎస్.కె.పద్మ మాట్లాడుతూ అంగన్‌వాడీలను వేధిస్తూ మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని, దుర్భాషలాడుతున్నారని దీంతో అంగన్‌వాడీలు మనోధైర్యాన్ని కోల్పోతున్నారని చెప్పారు. అనంతరం తుని రూరల్ సిడిపిఒకు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరి సుబ్బలక్ష్మి, సమాధానం, రమణమ్మ, సుజాత, శాంతి, నవరత్నం, శ్రీలక్ష్మి, పి.ఇంద్ర పాల్గొన్నారు.



పిఠాపురంలో..



కాకినాడలో..



తునిలో..

అక్రమ క్వారీలను తక్షణమే మూసివేయాలి

ప్రజాశక్తి -రౌతులపూడి

ఎస్.పైడిపల్లి క్వారీలో అక్రమ తవ్వకాలు, బ్లాస్టింగ్ వల్లే పోతేటి వరహాలు, లక్ష్మి దుర్గ భవాని దంపతులు మరణించారని అనధికార క్వారీ తవ్వకాలు చేపట్టిన వారిపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి రాజశేఖర్ శుక్రవారం డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాన్ని శుక్రవారం ఆయన పరామర్శించి బాధిత కుటుంబానికి సిపిఎం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తల్లిదండ్రులు మృతితో ఇద్దరు పిల్లలు అనాథలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ముఖ్యమంత్రి, కలెక్టర్ స్పందించాలని రాజశేఖర్ కోరారు. అనధికారికంగా తవ్వకాలు చేపడుతున్నా రెవెన్యూ మైన్స్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లనే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని అధికారుల తీరుపై రాజశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లరాతి క్వారీలను తక్షణమే మూసివేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో ప్రజా సంఘాల నాయకులు నక్కల శ్రీను, కె.లోవరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జి.రాము తదితరులు ఉన్నారు.



బాధితులతో మాట్లాడుతున్న రాజశేఖర్

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-కాకినాడ

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా మహాసభలు రెండో రోజు శుక్రవారం స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.రాజా సమక్షంలో జిల్లా కమిటీని 21 మందితో ఎన్నుకున్నారు. అధ్యక్షులునిగా జి.రాము, జిల్లా కార్యదర్శిగా ఎం.గంగా సూరిబాబు, ఉపాధ్యక్షులుగా జి.శ్రీకాంత్, పి.వరహాలు, పి.లోవతల్లి జిల్లా సహాయ కార్యదర్శిగా జి.దినేష్ కుమార్, ఎస్.లలితాదేవి, జిల్లా కమిటీ సభ్యులుగా జగదీష్, షేక్ సైమా, మణికంఠ, లోవరాజు, సిద్దు, బాజీ, జయరాజు, సత్య, ప్రవీణ్, రవీంద్ర, రోజా, మాధవ్ ఎన్నికయ్యారు. మహాసభల్లో విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, జూనియర్ కళాశాల నిధులు కేటాయించి అధ్యాపకులను నియమించాలని, యూనివర్సిటీలకు నిధులు కేటాయించాలని, ఖాళీగా ఉన్న పోస్ట్ భర్తీ చేయాలని, ఎయిడెడ్ కళాశాలకు ఎయిడ్ కొనసాగించాలని లేదా ప్రభుత్వంలో విలీనం చేయాలని, విద్యార్థి నులపై దాడులు, అత్యా చారలను నిరోధించాలని అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన అందరికీ ఇవ్వాలని, బకాయిలు చెల్లించాలని, విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, రాష్ట్రంలో కొత్తగా కేంద్రీయ రాష్ట్ర విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని, డిగ్రీ కళాశాలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియం సమాంతరంగా కొనసాగించాలని, జిల్లాలో తొండంగి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నూతన భవనం నిర్మించాలని, పిఠాపురం ఆర్ఆర్‌బిహెచ్ ఆర్ డిగ్రీ కళాశాలకు నూతన భవనం నిర్మించాలని, కాకినాడ పిఆర్ ఒకేషనల్ కళాశాలకు నూతన భవనం నిర్మించాలని, కాకినాడ జగన్నాథపురం గిరిజన బాలికల సంక్షేమ హాస్టల్ ఏర్పాటు చేయాలని తీర్మానించారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజా



రాము, అధ్యక్షుడు



గంగాసూరిబాబు, కార్యదర్శి

లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి-కాజులూరు

కాకినాడ జిల్లాలో లక్ష మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసినట్లు వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్.విజయ కుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని కోలంక, దుగ్గుదుర్రు, కాజులూరులో రైతు భరోసా కేంద్రాలను పరిశీలించి ధాన్యం అమ్మకాల రికార్డులను పరిశీలించారు. డివి.నరసింహరాజు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. పట్టుబడి పట్టిన ధాన్యం బ్యాంక్ గ్యారంటీ లేకపోవడంతో రైతుల కల్లాల వద్ద రెండు మూడు రోజులు నిలిచిపోతున్నాయని, ధాన్యం పట్టుబడి పట్టినప్పుడు ప్రభుత్వం నిర్దేశించిన తూకం కంటే అదనంగా ధాన్యం తూకాలు వేస్తామని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న గోనే సంచులు శిథిలం కావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రభుత్వం ఇస్తున్న రవాణా ఛార్జీలు, హమాలీ ఛార్జీలు సరిపోవడం లేద చెఆప్పరు. దీనిపై జెడి విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా రైస్ మిల్లర్లు గాని సిబ్బంది గాని వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ బాబూరావు, టెక్నికల్ వ్యవసాయ అధికారి గాయత్రి, వ్యవసాయ అధికారి అశోక్ సచివాలయ వ్యవసాయ సహాయకులు సురేష్, ప్రసన్న, కనక దుర్గ, కిషోర్ నాయుడు, అనిత, రోజ్లిన్ సిబ్బంది పలువురు రైతులు పాల్గొన్నారు.



ధాన్యాన్ని పరిశీలిస్తున్న జెడి

అవినీతి నిర్మూలన వ్యక్తిగత బాధ్యత

ప్రజాశక్తి-కాకినాడ

ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించినట్టు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవి.ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెంది, ఆ అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలంటే అవినీతికి దూరంగా ఉండాలన్నారు. అవినీతి రహిత వ్యవస్థలే ఉన్నత భారతదేశాన్ని నిర్మిస్తాయని, విద్యార్థులు తమ కర్తవ్యాన్ని తాము నిర్వహిస్తూ తమ లక్ష్యాన్ని నీతివంతంగా సాధించాలని తెలిపారు. అనంతరం విద్యార్థుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. లక్ష్మీనారాయణ నగర్, అయోధ్య నగర్, కొత్త కాకినాడ పరిసర ప్రాంతాల్లో అవినీతి అంతం అదే మన పంతం, అవినీతి రహిత భారతదేశాన్ని నిర్మిద్దాం-అభివృద్ధి బాటలో పయనిద్దాం అనే నినాదాలతో ర్యాలీ సాగింది. ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇన్‌ఛార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, దివాకర్‌రావు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఎస్ఎఫ్ఐ సభల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పిఠాపురం

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 17వ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఎఫ్ నాయకులు శుక్రవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పట్టణాధ్యక్షుడు సిద్దు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డిసెంబర్ 13 నుంచి 16 వరకూ అఖిలభారత మహాసభలు జరుగుతాయన్నారు. ఈ మహాసభలో ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం చేసిన పోరాటాలను సమీక్షించుకుని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకుంటారన్నారు. ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం ఎస్ఎఫ్ఐ చేస్తున్న పోరాటాలకు సంఘీభావంగా విద్యార్థులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. లోవరాజు, వెంకటేష్, యామిమా, ప్రసన్న, హాలిమా ఉన్నారు.

క్వారీని పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి -రౌతులపూడి

మండలంలోని ఎస్.పైడిపాల గ్రామ శివారులని నల్లరాతి క్వారీలో బుధవారం ప్రమాదం చోటు చేసుకున్న నేపథ్యంలో క్వారీని శుక్రవారం తుని రూరల్ సిఐ సన్యాసిరావు. కోటనందూరు ఎస్ఐ స్వామి నాయుడు, తహశీల్దారు ఎల్.శివకుమార్ పరిశీలించారు. ప్రమాదానికి బాధ్యులైన ఎస్.పైడిపాల సర్పంచ్ భర్త జిగిరెడ్డి సత్తిబాబు, ప్రసాద్ రెడ్డిపై 304 పార్ట్ 2 సెక్షన్‌పై కేసులు నమోదు చేసినట్టు సిఐ సన్యాసిరావు తెలిపారు. అనంతరం అధికారుల బృందం తహశీల్దారు కార్యాలయానికి చేరుకుని క్వారీ నిర్వహణకు సంబంధించిన వివరాలను పొందుపరిచారు. నివేదికను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు.

గృహ నిర్మాణాల వేగవంతానికి చర్యలు

ప్రజాశక్తి-కాకినాడ

జిల్లాలో గృహ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు అధికారులు ప్రణాళికాయుత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరు కార్యాలయంలో కాకినాడ, డివిజన్‌లో గృహ నిర్మాణాల పురోగతిపై కలెక్టరు కతికా శుక్లా హౌసింగ్, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఆయా మండలాల్లో ఉన్న లేఔట్‌లలో ప్రస్తుత గృహ నిర్మాణాల పురోగతిపై కలెక్టరు అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం కింద జిల్లాలో చేపట్టిన నిర్మాణాలకు సంబంధించి పెద్ద లేఔట్‌లలో జరుగుతున్న గృహ నిర్మాణాలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఇంకా నిర్మాణ పనులు ప్రారంభం కాని లేఔట్లలో వెంటనే గుత్తేదారులను గుర్తించి గృహ నిర్మాణాలు ప్రారంభించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు క్షేత్రస్థాయి సమన్వయ శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. గృహ నిర్మాణాలకు అవసరమైన ఇసుక, సిమెంట్ ఇతర సామాగ్రి అంతా అందుబాటులో ఉన్నందున నిర్మాణ పనులు వేగవంతం చేసి స్టేజ్ కన్వర్షన్ జరిగే విధంగా చూడాలన్నారు. గృహ నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు వెంటనే విద్యుత్, తాగునీరు కనెక్షన్లతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలని కలెక్టరు అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్, కాకినాడ నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు, మెప్మా పీడీ బి.ప్రియంవద, కాకినాడ, పెద్దాపురం డిఎల్‌డిఒలు పి.నారాయణవర్తి, కెఎన్వీ ప్రసాద్ రావు, వివిధ మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఒలు కమిషనర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

అంబేద్కర్ విగ్రహం మాయంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - తాళ్లరేవు

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కమ్యూనిటీ స్థలంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటే ఆ విగ్రహాన్ని అధికారులే ఎత్తుకెళ్లిపోయారని పలువురు గ్రామ ప్రజలు తాళ్లరేవు తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఫిర్యాదు చేశారు. గ్రామస్తులు పలివెల నవీన్, కావూరి సుబ్రహ్మణ్యం, ఒంటెద్దు వీరబాబు, మాకిరెడ్డి శివశంకర్, శీలం వీరభద్రరావు, నాగాబత్తుల వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల మేరకు.. సుంకరపాలెం పంచాయతీ సాయి చంద్ర కాలనీలో అంబేద్కర్ వర్ధంతిలో భాగంగా ఇటీవల కాలనీకి చెందిన వాటర్ ట్యాంక్ ఎదురుగా ఉన్న సామాజిక స్థలంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఆ విగ్రహాన్ని స్థానిక ప్రజాప్రతినిధుల అండతో పంచాయతీ కార్యదర్శి, కోరంగి పోలీసులు తీసుకెళ్లిపోయారని చెప్పారు. డిటి సూరిబాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిజి.రాజు, ఎస్.వేణు, విబి.కిషోర్, ఎం.శివ, కె.సుబ్రహ్మణ్యం, జి.వాసు, వి.కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడం అన్యాయమని సిపిఎం మండల కార్యదర్శి టేకుమూడి ఈశ్వరరావు అన్నారు.



కాలనీలో అంబేద్కర్ విగ్రహం

తుపానుపై ఆందోళన వద్దు

ప్రజాశక్తి - తాళ్లరేవు


తుపాను ప్రభావం జిల్లాపై తక్కువగా ఉంటుందని రైతాంగం ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయకుమార్ అన్నారు. శుక్రవారం తాళ్లరేవు మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి రైతులతో మాట్లాడారు. కళ్ళాల్లో ఉన్న ధాన్యంపై పూర్తిస్థాయిలో బరకాలు కప్పి జాగ్రత్తపరచాలన్నారు. తేమశాతం 17 నుంచి 19 శాతం వరకు ఉన్నప్పటికీ ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రతి గింజకూ మద్దతు ధర కల్పించడానికి ఏర్పాట్లు చేసిందన్నారు. సాధారణ రకం (కామన్) క్వింటాలకు రూ.2,040లు, 75 కేజీల బస్తాకుకు రూ.1,530 గ్రేడ్ ఏ రకం క్వింటాలుకు రూ.2060, 75 కేజీలకు రూ.1,545 ధర ఇస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరప సబ్ డివిజన్ ఎడి కె.బాబూరావు, తాళ్లరేవు ఎఒఎస్ ప్రశాంతి, ఎఒలు దీపిక, కిషోర్‌బాబు, చినబాబు, కిరణ్మయి పాల్గొన్నారు.

పట్టాభి కార్మికుల బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-పెద్దాపురం

పట్టాభి అగ్రో ఫుడ్స్ పరిశ్రమలో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం కార్మికులు బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టాభి పరిశ్రమ గేటు వద్ద ఈ ర్యాలీని సిఐటియు మండల అధ్యక్షుడు గడిగట్ల సత్తిబాబు జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కాకినాడలోని జిల్లా కార్మిక శాఖ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా గడిగట్ల సత్తిబాబు మాట్లాడుతూ కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని కోరినందుకు కార్మికులను విధుల నుండి తొలగించడం అన్యాయం అన్నారు. రెండు నెలలుగా కార్మికులు ఆందోళన చేస్తున్నా యాజమాన్యం స్పందించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో డి.క్రాంతి కుమార్, దేవాబత్తుల రమేష్‌బాబు, బేదంపూడి పెదబాబు, గోళ్ల బాలరాజు, కొమ్ము వరప్రసాద్, కందా శివ, పెంకే శ్రీను, కుందేటి జాన్, యోహాన్ రాజు, పారంగి తేజా తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఎఐటియుసి సభల కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-కాకినాడ

కేరళలో డిసెంబర్ 16 నుండి 20 వరకూ నిర్వహిచే ఎఐటియుసి జాతీయ మహాసభలో కరపత్రాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఎఐటియుసుఇ జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు మాట్లాడుతూ కేరళలో జరగబోయే జాతీయ సభలను జయప్రదం చేయాలని కోరారు. దేశంలో 29 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి వివిధ రంగాలకు చెందిన కార్మిక సంఘాల నుంచి భారీ స్థాయిలో ప్రతినిధులు పాల్గొంటారని, దేశంలో నెలకొన్న నేటి విపత్కర పరిస్థితుల్లో ఈ మహాసభలకు అత్యంత ప్రాధాన్యత ఉందని చెప్పారు. మతోన్మాద ఫాసిస్ట్ బిజెపి చెర నుంచి దేశాన్ని కాపాడుకోవాల్సిన చారిత్రక దశలో ఈ మహాసభలు జరుగుతాయని, అందువల్లే మహాసభలకు అత్యంత ప్రాధాన్యత ఉందని ఆయన అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ కార్మిక వర్గం శతాబ్దాల కాలంగా అనేక పోరాటాలు చేసి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు కార్మిక కోడ్స్ అమలు చేయడానికి బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, బేరా సారాలు జరిపే హక్కులన్నిటినీ తుంగలో తొక్కేస్తోందని కనీస వేతనాలు, పని భద్రత, పని ప్రదేశాల్లో రక్షణ, సామాజిక భద్రత లాంటి హక్కులు అన్నిటిని నీరుగాచే ప్రయత్నాలు చేస్తుందని, అందుకనే ఈ జాతీయ మహాసభల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా జాతి మహాసభ దోహదపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కె.ఆదినారాయణమూర్తి, పెద్దిరెడ్డి సత్యనారాయణ, టి.అన్నవరం, బొబ్బిలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

12న జాబ్ మేళా

కాకినాడ కార్పొరేషన్ : కాకినాడ కలెక్టరేట్ ప్రాంగణంలో వికాస కార్యాలయంలో ఈ నెల 12న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు పీడీ లచ్చారావు తెలిపారు. ఈ జాబ్ మేళాలో 10 కంపెనీల్లో సుమారు 394 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 12న కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉదయం 9 గంటలకు సర్టిఫికెట్స్ జెరాక్స్‌లతో హాజరవ్వాలని, వివరాలకు 8297400666 నెంబరలో సంప్రదించాలని ఆయన కోరారు.

విరుచుకుపడుతున్న కెరటాలు

యు.కొత్తపల్లి : బంగాళాఖాతంలో ఏర్పడిన మండుస్ తుఫాన్ కారణంగా ఉప్పాడ కాకినాడ బీచ్ రోడ్‌లో సముద్రపు అలలు ఉవ్వెత్తిని ఎగిసి పడుతున్నాయి. బీచ్ రోడ్డు గుండా ప్రయాణించే వాహనదారులకు అలలు ఎగిసిపడి వాహనాలపై పడుతుండడంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. రెండు రోజుల నుంచి వాతావరణంలో మార్పు చోటు చేసుకున్నప్పటికీ శుక్రవారం సముద్రుడు ఉగ్రరూపం చూపడంతో సముద్రానికి రక్షణగా వేసిన రక్షణ రాళ్ల అలల తాకిడికి రోడ్డుపైకి చేరుతోంది.

దర్యాప్తు కేసుల పురోగతిపై దృష్టి పెట్టండి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జిల్లావ్యాప్తంగా దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతిపై పోలీస్ సిబ్బంది దృష్టి పెట్టాలని ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు సూచించారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో కేసుల దర్యాప్తు, సారా నిర్మూలనపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్స్ పరిధిలో దర్యాప్తు చేస్తున్న కేసులపై పురోగతి సాధించాలని అధికారులకు సూచించారు. నాటు సారా అరికట్టేందుకు పటిష్ట ప్రణాళికల ద్వారా ముందుకు వెళుతున్నట్టు చెప్పారు. నాటు సారా అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించామని, ఎవరైనా సారా అమ్మినట్లు తెలిస్తే వారిపై చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో ఎఎస్‌పి పి.శ్రీనివాస్, ఎబి డిఎస్‌పి ఎం.అంబికా ప్రసాద్, మురళీకష్ణారెడ్డి, మురళీమోహన్, ఈశ్వరుడు, బి.నాగేశ్వరనాయక్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

జెఎన్‌టియుకెలో ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి-కాకినాడ

జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవారం యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విసి ప్రొఫెసర్ జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ విద్యార్థులు యుసిఇకె కళాశాలలో విద్యనభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదిగిన పూర్వ విద్యార్థులను మార్గదర్శకంగా తీసుకుని కళాశాల కీర్తిని మరింత ఇనుమడింపజేయాలన్నారు. విద్యార్థులు ముఖ్యంగా పాఠ్యాంశాల అభ్యసనకే కాక ప్రయోగ పద్ధతిలో అభ్యసించేందుకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు.



కేంద్రాన్ని సందర్శించిన బృందం

శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం సందర్శన

ప్రజాశక్తి - కాకినాడ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్ లో భాగంగా శుక్రవారం శ్రీహరికోట అంతరిక్ష పరిశోధన కేంద్రాన్ని కాకినాడ జిల్లా సైన్స్ కాంగ్రెస్ బృందం సందర్శించింది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో ఎన్నో విషయాలను శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. కమాండ్ కంట్రోల్ కేంద్రం, రాకెట్ ప్రయోగ ప్రదేశం, రాకెట్లు తయారుచేయు ప్రయోగశాల, రాకెట్ మ్యూజియం సందర్శించారు. ప్రఖ్యాత సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించడం పై విద్యార్థులు ఆనందాన్ని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమం లో జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయ కర్త కేసరి శ్రీనివాసరావు, అకడమిక్ సమన్వయ కర్త కె.వెంకట్రావు, విద్యార్థులు, గైడ్ టీచర్లు పాల్గొన్నారు.

లైంగిక వేధింపులపై బాలికలకు అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

మహిళలపై లైంగిక వేధింపుల నిరోధము, నిషేధము, పరిహారం వంటి అంశాలపై శుక్రవారం పెద్దాపురం, సామర్లకోట ఐసిడిఎస్ ప్రాజెక్టుల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, లూథరన్ హైస్కూల్స్‌లో కిశోర బాలికలకు అవగాహన సదస్సులు నిర్వహించారు. సిడిపిఒ డి.ఉష అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో సూపర్‌వైజర్లు ఉమాదేవి, చంద్రకళ, మంగ, రామలక్ష్మి బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల హెచ్ఎం పిజె.రవీంద్ర, లూథరన్ హైస్కూల్ హెచ్ఎం ఎన్.ఫలిప్‌రాజు, ఉపాధ్యాయులు,అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్లు పాల్గొన్నారు.

'విధ్వంసం తప్ప అభివృద్ధి లేదు'

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ఒకవైపు విధ్వంసం, మరోవైపు విగ్రహాల ధ్వంసం, మరోవైపు ప్రశ్నిస్తున్న టిడిపి నాయకులపై అక్రమంగా కేసులు పెట్టి అరెస్టులు చెయ్యడం తప్ప వైసిపి ప్రభుత్వం అభివృద్ధి చేసింది ఏమీ లేదని పెద్దాపురం నిమ్మకాయల చినరాజప్ప విమర్శించారు. శుక్రవారం ఆయన మండలంలోని మాధవపట్నంలో 'ఇదేం కర్మ' మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ప్రచారం నిర్వహించారు. కక్ష సాధింపు, కేసులు, జనాలపై బాదుడు కార్యక్రమాలు తప్ప సిఎం జగన్ ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఎంఎల్ఎ చినరాజప్ప అన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శ్రీనివాసాచార్యులు చౌదరి (శ్రీనుబాబు), తోటకూర శ్రీనువాసు, సర్పంచ్ చీకట్ల వెంకటేష్, మాజీ సర్పంచ్‌లు పిల్లి కృష్ణప్రసాద్, ముడికి పెద్దిరాజు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వయోపరిమితి సడలింపు ఇవ్వాలి

ప్రజాశక్తి-కాకినాడ

ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టుల నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగ అభ్యర్థులకు వయోపరిమితి అంశం తీవ్ర నిరాశను కలిగించిందని సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ అన్నారు. వైసిపి అధికారంలోకి వస్తే పోలీసు శాఖలో ఏడాదికి 6,700 పోస్టుల చొప్పున భర్తీ చేస్తామని వాగ్దాం చేశారని, లక్షలాది మంది నిరుద్యోగులు ప్రభుత్వ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. కానీ నాలుగు సంవత్సరాలుగా నోటిఫికేషన్లు వెలువడలేదని, దీనికోసం సన్నద్ధమైన వేలాది మంది అభ్యర్థులకు వయో పరిమితి నిబంధన ఇబ్బందిగా మారిందన్నారు. నోటిఫికేషన్‌లో జాప్యం వల్ల నిరుద్యోగులకు నష్టం జరుగకుండా నివారించాలని, అభ్యర్థుల వయోపరిమితి 35 సంవత్సరాలకు పెంచాలని ఆయన కోరారు.

శెట్టిబలిజ యువశక్తి సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-రాజోలు

ఆపదలోవున్న పేదలకు ఆర్థికంగా సహాయం చేసి ఆదుకునే గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవాసంస్థ సేవలు ప్రశంసనీయమనిరాష్ట్ర ప్రభుత్వ నెడ్ క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్ అన్నారు. మస్కట్‌లో ప్రమాదానికి గురై వెన్నుపూస విరిగిపోయిన వేగివారిపాలెం గ్రామానికి చెందిన పితాని నాగబాబుకి ఆపరేషన్ ఖర్చులనిమిత్తం గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవాసంస్థ సమకూర్చినరూ రూ.60వేలు శుక్రవారం బాధితునికి అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి కేతా శ్రీనివాస్, సంస్థ అధ్యక్షుడు కట్టా భాస్కర్, అకౌంటెంట్ గుబ్బల శ్రీనివాస్, శెట్టిబలిజ డైరెక్టర్ దొంగ శ్రీనివాస్, చొల్లంగి వెంకటరమణ, సభ్యులు దొంగ శ్రీనుబాబు, కట్టా శివ, బైరిశెట్టి వెంకటరమణ, గుబ్బల ప్రసాద్, కడలి రాంబాబు, కట్టా వెంకటరమణ, గుత్తుల రమణ, కాంద్రేగుల వెంకటేశ్వరరావు,దుర్గారావు పలువురు పాల్గొన్నారు.

ముంపు సమస్య పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం


సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

రైతుల ఎదుర్కొంటున్న ముంపు సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్టుడాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్శిటి బోర్డు సభ్యుడు జిన్నూరి వెంకటేశ్వరరావు అన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి మండల అధ్యక్షుడు మానే శ్రీను అధ్యక్షతన వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. దాళ్వా లో తీసుకోవలసిన జాగ్రత్తలపై మండల వ్యవసాయాధికారి జి.కుమార్‌బాబు రైతులకు వివరించారు. వ్యవసాయ, ఉద్యా న వన రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం వెంకటేశ్వరరావును సత్కరించారు. కార్యక్రమంలో వైసిపి రైతు విభాగం మండల అధ్యక్షులు చిక్కం బాలయ్య, రైతులు అగ్రికల్చర్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు. జిన్నూరి వెంకటేశ్వరరావును అల్లవరం ఎంపిపి ఇళ్ళ శేషారావు, జెడ్‌పిటిసి సభ్యులు గెడ్డం సంపదరావు, గన్నవరపు శ్రీనివాసరావు, సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ తదితరులు సత్కరించారు.

'రుడా'లో విలీనం చేయొద్దు

ప్రజాశక్తి -మండపేట

మండపేట నియోజకవర్గ గ్రామాలను రాజమహేంద్రవరం అర్బన్ డవెలప్‌మెంట్ ఆథారటి(రుడా) లో విలీనం చేయవద్దని ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండపేట నియోజకవర్గంలోని గ్రామాలను 'రుడా'లో కలిపితే వారికి కలిసొస్తుందనే ఉద్దేశంతో పంచాయితీ అధికారులు స్థానిక సంస్థల ప్రతినిధులను కోరుతూ ఒత్తిడి తీసుకొస్తున్నట్టు తెలిసిందన్నారు. గ్రామాలన్నీ 'రుడా' లో విలీనం అయితే సర్పంచ్ లు వార్డు సభ్యులు సైతం నష్టపోవాల్సి వస్తుందన్నారు. ఈ విషయంలో తమ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులతో వైసిపి సర్పంచ్ లు, వార్డు సభ్యులు సైతం అంతా ఏకతాటి మీదకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీలకతీతంగా అందరూ ఐకమత్యంగా ఉండి హక్కులను పంచాయతీలకు వచ్చే ఆదాయాన్ని నష్టపోకుండా జాగ్రత్త పడి రాబోయే తరాలకు మార్గదర్శకంగా ఉండాలని ఆయన సర్పంచ్ లకు విజ్ఞప్తి చేశారు.

గర్భిణులకు పౌష్టికాహారం అందజేత

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

పిఎంఎస్ఎంఎ కార్యక్రమంలో భాగంగా ఎస్.యానాం పిహెచ్‌సిలో శుక్రవారం గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. కెయిర్న్ వేదాంత సంస్థ సహకారంతో జనకళ్యాణ వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి డాక్టర్ బి.లోవ సుధ, డాక్టర్ జి.ఢిల్లీ ప్రసాద్, జనకళ్యాణ్ సంస్థ కో-ఆర్డినేటర్ బీర బాలరాజు సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందికి సహకరించాలి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

చెత్తను రోడ్లపైన, డ్రైన్లలోను వేయకుండా పారిశుధ్య సిబ్బందికి ప్రజలు సహకరించాలని కాకినాడ నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన రెండో సర్కిల్ పరిధిలోని నాలుగో డివిజన్ ఎండోమెంట్ కాలనీ ప్రాంతంలో పారిశుధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటింటికీ చెత్త సేకరణ తీరును పర్యవేక్షించారు. ప్రజలు తడి-పొడి చెత్త హానికర వ్యర్థాలను వేరువేరుగా ఇస్తున్నారో లేదో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కమిషనర్ మాట్లాడుతూ కొన్ని ప్రాంతాల్లో అక్కడక్కడా చెత్తను రోడ్లపైన, డ్రైన్లలో వేస్తున్నారని, ఇది పారిశుధ్య నిర్వహణకు ఆటంకంగా ఉంటుందన్నారు. మెరుగైన పారిశుధ్య సేవల కోసం ప్రతిపాదించిన యూజర్ ఛార్జీలను ప్రతి ఒక్కరూ చెల్లించాలని ఇన్‌ఛార్జి కమిషనర్ నాగ నరసింహారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చాలా ప్రాంతాల్లో ప్రజలు బాగా సహకరిస్తున్నారన్నారు.

తాగునీరు అందించడమే ధ్యేయం

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం యుద్ధ పెద్ద ప్రాతిపదికన నీళ్ల ట్యాంక్ నిర్మాణాలు చేపడుతున్నట్టు ఎంఎల్ఎ పెండెం దొరబాబు తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా శుక్రవారం కొత్త మూలపేటలో ఆయన పర్యటించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం అమరవిల్లి రూ.50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన నీళ్ల ట్యాంకును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిపి కారే సుధా శ్రీనివాస్, వైస్ ఎంపిపి మాదిరెడ్డి దొరబాబు, మండల అధ్యక్షులు ఆనాల సుదర్శన్, పులి జయబాబు, వడ్డి నాగమణి, బండి దావీదు, నక్కా మణికంఠ, రావి రమేష్, గొరిసే కాపురెడ్డి, గాది గంగబాబు పాల్గొన్నారు.

12 నుంచి క్లీన్ సిటీపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 12 నుండి 18 వ తేదీ వరకు వారం రోజులపాటు పట్టణ పరిధిలో క్లీన్ సిటీపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర తెలిపారు. 12,13 తేదీలలో క్లస్టర్ వారీగా ఆయా ప్రాంతాలలో అవగాహన కల్పిస్తారన్నారు. 14న వార్డుల వారీగా, 15న మున్సిపాలిటీ లెవెల్‌లో ఈ సదస్సులు నిర్వహిస్తారన్నారు. 16న సచివాలయాల వద్ద ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణపై క్లీన్ ఆంధ్రప్రదేశ్‌పై ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహిస్తారన్నారు. 17న అన్ని వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ చేపడతారన్నారు. 18న ర్యాలీలు, మానవహారాలు నిర్వహిస్తారన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

ప్రజాశక్తి-కోటనందూరు

విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యత ఎంతో అవసరమని ఇంపాక్ట్ ఫౌండేషన్ ప్రతినిధులు వైఎస్ఎల్.శ్రీనివాసరావు, జి.నాగేశ్వరరావు అన్నారు. 8, 9వ తరగతి విద్యార్థులకు లక్ష్యం అంటే ఏమిటి, లక్ష్య సాధనలో ఎదురయ్యే అవరోధాలను ఏరకంగా ఎదుర్కోవాలి అనే అంశాలపై వీరికి అవగాహన కల్పించారు. విద్యకు పేదరికం అడ్డు కాకూడదన్నారు. శుక్రవారం కోటనందూరు, బిహెచ్.కోట, డి.పోలవరం, బొద్దవరం జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుని దర్శించుకున్న డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-అయినవిల్లి

అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని శుక్రవారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా డిఎంహెచ్ఒ ఎం.దుర్గారావు, ఎఒ కళాధర్ దర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వీరికి తొలుత కార్యనిర్వహణాధికారి ు స్వాగతం పలికగా అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రముతో సత్కరించారు. వీరి వెంట అయినవిల్లి మండల వైద్యఅధికారి బి.మంగాదేవి, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

11న మాదిగ రాజకీయ చైతన్య సభ

ప్రజాశక్తి -అమలాపురం

అమలాపురంలో ఈ నెల 11న నిర్వహించనున్న మాదిగ రాజకీయ చైతన్య సభ ను విజయవంతం చేయాలని పొలిటికల్ జె ఎ సి చైర్మన్ బొమ్మి ఇజ్రాయల్ కోరారు. శుక్రవారం స్థానిక ప్రీతి లాడ్జిలో శుక్రవారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వై ఎస్ ఆర్ కాంగ్రెస్, టిడిపి, జనసేన పార్టీలు మాదిగ సామాజిక వర్గానికి ఖచ్చితంగా సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎస్‌సి రిజర్వుడు స్థానాలు 29 ఎంఎల్ఎలకు కేవలం 8 స్థానాలే మాదిగలకు కేటాయిస్తున్నారని ఈసారి 14 ఎంఎల్ఎ స్థానాలు కేటాయించాలని అన్నారు. రాష్ట్రంలో 4 ఎంపి స్థానాలను ఎస్‌సిలకు రిజర్వుడు చేయగా అందులో 2 స్థానాలు మాదిగలకు కేటాయించాలన్నారు. జిల్లాలో 2 ఎంఎల్ఎ స్థానాలు, 1 ఎంపీ స్థానం మాదిగలకు కేటాయించాలని అన్నారు. ఈ సమావేశంలో పెదపూడి శ్రీనివాసరావు, మోకాటి నాగేశ్వరరావు, ఆకుమర్తి సత్యనారాయణ, నువ్వుంద్రు నాని, పెదపూడి ఏడుకొండలు, లూటికుర్తి మూర్తి, మోకాటి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి -అమలాపురం

పాత్రికేయుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆయన అమలాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హిమాన్షు శుక్లా, డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు, ఆర్‌డిఒ వసంత రాయుడు లు హోటల్ సత్కార్‌లో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం అమలాపురం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొమ్మినేని ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం రాష్ట్ర రవాణ శాఖ మంత్రి విశ్వరూప్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో పాత్రికేయులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని తిరుగుడుమెట్ట గ్రామంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు శుక్రవారం దాడి చేసి ఐదుగురిని అరెస్టు చేశారు. ఎస్ఐ కెవి.రమణ తెలిపిన వివరాల మేరకు కొవ్వూరు రూరల్ సిఐ ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహించామన్నారు. తిరుగుడు మెట్ట శివారు కోకో తోటల్లో నిర్వహిస్తున్న శిబిరంపై సిబ్బందితో కలిసి దాడులు చేశామన్నారు. ఈ దాడిలో రూ.51,500 నగదు, 13 వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. 8 వాహనాలకు సంబంధించిన వ్యక్తులు పారిపోయారని తెలిపారు. వారి వివరాలు సేకరించి కేసులు నమోదు చేస్తామన్నారు.

సంక్షేమ పాలనను ప్రజలు ఆశీర్వదించాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన దాదాపు 95 శాతం హామీలు అమలు చేస్తూ ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి పాలనను అందిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని సిఎం జగన్‌ను ప్రజలు తిరిగి ఆశీర్వదించాలని స్టేట్ హౌసింగు కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం జి.మేడపాడులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎఎంసి మాజీ చైర్మన్ మోరంపూడి రంగా పుట్టిన రోజు వేడుకల్లో దొరబాబు పాల్గొని రంగాను పూలమాలలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట ఎంపిపి సత్తిబాబు పాల్గొన్నారు.

ఘనంగా మానవ హక్కుల దినోత్సవం

ప్రజాశక్తి-సామర్లకోట

మండలంలోని భవిత కేంద్రంలో శుక్రవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ అధ్యక్షతన భవిత దివ్యంగుల పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, రొట్టెలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఇఒ వై.శివరామకృష్ణయ్య విద్యార్థులకు పండ్లు, రొట్టెలు, బిస్కెట పంపిణీ చేసి కేకు కోసి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అప్పలకొండ మాట్లాడుతూ ఈ నెల 10న మానవ హక్కుల దినోత్సవం కాగా శనివారం పాఠశాల సెలవుదినం అయినందున ఈ రోజు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఎవరికైనా మానవ హక్కులకు భంగం కలిగితే జాతీయ మానవ హక్కుల కమిషన్, లేదా రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించి న్యాయం పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో మానవహక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచే నానిబాబు, నాయకులు ఎస్.రెహమాన్, జుత్తుక అప్పారావు, ఎం. డీ వల్లి బాషా, ఎం డి మున్వర్ పాల్గొన్నారు.

ఆర్‌బికెల్లో ధాన్యం కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు కృసఒ చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలాక్కియా అధికారులు, సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఆమె కొమరగిరి రైతు భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. మద్దతు ధరకు రైతుల నుంచి ధాన్యం సేకరణకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి.. వారికి అవసరమైన విధంగా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఆర్‌బికెల సందర్శన సందర్భంగా రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మాండౌస్ తుపాను నేపథ్యంలో జిల్లాలోని పలు ప్రాంతాలకు వర్ష సూచన ఉన్నందున రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు చేర్చేలా చూడాలని స్పష్టం చేశారు. కళ్లాల్లో ధాన్యం రాశులు ఉంటే వాటిని సురక్షిత ప్రాంతాల్లో భద్రపరచేలా చూడాలని అధికారులకు జెసి సూచించారు. వ్యవసాయ, పౌర సరఫరాల అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

అభివృద్ధి పనుల్లో రాజీ లేదు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

అభివృద్ధి పనుల్లో రాజీ పడే ప్రసక్తి లేదని ప్రతిపాడు ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. మండలంలోని తిరుమాలి గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు డ్రైనేజీలు మంచినీటి వ్యవస్థ అభివృద్ధి పనులకు నిధుల కొరత లేదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లింగ వివక్షపై అవగాహన

ప్రజాశక్తి- కరప

సమాజంలో లింగ వివక్షతను చూపకుండా సమాన అవకాశాలు కల్పించి, వారు సమాన హక్కులు పొందేందుకు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు టీ ఆదిలక్ష్మి అన్నారు. శుక్రవారం ఆమె డ్వాక్రా సంఘ మహిళలతోనూ, యానిమేటర్లతోనూ సమావేశమై పిల్లల పట్ల ఆడ మగ అనే బేధం లేకుండా సమాన అవకాశాలు కల్పించాలన్నారు. ఈ వివక్షపై మండలంలో అన్ని గ్రామాలలో అవగాహన కల్పిస్తామని ఆమె పేర్కొన్నారు.

ధాన్యం తూకంలో అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-కాకినాడ

ధాన్యం తూకం విషయంలో అప్రమత్తంగా ఉండాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించినట్లు జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం సూచించిన ధర్మకాటా వద్ద తూకం వేసిన తర్వాత ఇచ్చిన వివరాలకు, మిల్లుల వద్ద తూకం వేసిన వివరాలకు బాగా తేడా వస్తోందంటూ వస్తున్న వార్తల నేపథ్యంలో నిజనిర్ధారణకు శుక్రవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్‌కు ఆదేశించినట్లు తెలిపారు. లీగల్ మెట్రాలజీ అధికారులు గొల్లప్రోలు, బి.ప్రత్తిపాడు, చేబ్రోలు, తాటిపర్తిలో వివిధ మిల్లుల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించారని మిల్లుల వద్ద వే బ్రిడ్జిల పనితీరును పరిశీలించారని వెల్లడించారు. మొత్తం 11 చోట్ల తనిఖీలు చేపట్టగా రెండు చోట్ల ఎలాంటి వేరియేషన్ లేదని, ఏడు చోట్ల పది కిలోల చొప్పున, ఒకచోట అయిదు కిలోలు తేడా వచ్చినట్లు అధికారులు నివేదించినట్లు తెలిపారు. బి.ప్రత్తిపాడులోని శ్రీ వీరభద్ర రైస్‌మిల్లులో 50 కిలోల తేడా వచ్చినట్లు గుర్తించారన్నారు. దీంతో ఈ రైసుమిల్లుపై కేసు రిజిస్టర్ చేసినట్టు తెలిపారు.

గర్భిణులకు పౌష్టికాహారం అందజేత

ప్రజాశక్తి-ఏలేశ్వరం, రౌతులపూడి

పత్తిపాడు మండలం రాచపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 120 మంది మహిళలకు శుక్రవారం పౌష్టికాహారం అందజేశారు. ప్రతిపాడు మండల వైసిపి నేత మామిడి నరసింహమూర్తి, అనంతలక్ష్మి పెళ్లిరోజు సందర్భంగా పౌష్టికాహారాన్ని అందజేసినట్టు వైద్యాధికారి పవన్ కుమార్ తెలిపారు. రౌతులపూడి రౌతులపూడి ప్రభుత్వాసుపత్రిలో 150 మంది గర్భిణులకు తహశీల్దారు ఎల్.శివకుమార్ శుక్రవారం పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిటి సత్యనారాయణ, వైద్యాధికారి జానకీదేవి, డాక్టర్ సునీత, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సత్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

వెంకన్న సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం


సభలో మాట్లాడుతున్న స్టాలిన్

విద్యార్థి దశ నుంచే వామపక్ష భావజాలంతో ఎఐఎస్ఎఫ్ ఉద్యమాల్లో పోరాట ప్రతిమ గల వ్యక్తిగా వెంకన్న చేసిన సేవలు చిరస్మరణీయమని సిపిఎం సీనియర్ నాయకులు డా. చెలికాని స్టాలిన్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు చల్లా రవికుమార్, పెద్దింశెట్టి లెలిన్ బాబు తదితరులు అన్నారు. శుక్రవారం స్తానిక బస్టాండ్ సెంటర్లో జిత్తిక వెంకన్న 20వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్న చారిటబుల్, మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు జిత్తుకు మల్లికార్జునుడు ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి సభలో వారు పాల్గొని మాట్లాడారు. .ఈ సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో పలువురు పంచాయతీ కార్మికులకు యూనిఫారం, వద్దులకు దుప్పట్లు అందజేశారు. తొలుత వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్ , కోరుమిల్లి సర్పంచ్ ఆచంట సత్యనారాయణ, ఎంఎంసి మాజీ చైర్మన్ పువ్వలచిట్టిబాబు, గూటం సత్యనారాయణ, సిపిఐ నాయకులు చిట్టూరి నాగేంద్రప్రసాద్, గుత్తి నాగేశ్వరరావు, లంకే కామేశ్వరరావు, పెద్దింశెట్టి లెలిన్ బాబు, ట్రస్ట్ నిర్వాహకులు జె మల్లికార్జునుడు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళిక పై ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి-ఐ.పోలవరం

గ్రామాల అభివృద్ధి ప్రణాళికపై మండల విద్యా శాఖ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమాలు శుక్రవారం ముగిశాయి. టి.కొత్తపల్లి ఎదుర్లంక, పాతఇంజరం, గోగుల్లంక, భైరవపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సర్పంచ్ లకు, ఎంపిటిసి సభ్యులకు, ఆయా శాఖల ఉద్యోగులకు శిక్షణా తరగతులు ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ ఎ. లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో ఎంపిపి మోర్త రాణి మిరియం జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. **కపిలేశ్వరపురం** గ్రామాల అభివృద్ధికి అధికారులంతా ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనిచేయాలని మండల ప్రత్యేక అధికారి ఎ.శాంతి, ఎంపిడిఒ ఎం.రామకష్ణారెడ్డి అన్నారు. కపిలేశ్వరపురం మండల పరిషత్ కార్యాలయం లో పంచాయతీ అభివద్ధి ప్రణాళిక తయారీ పై శుక్రవారం మూడవ రోజు వాగతిప్ప, నాగుల చెరువు, టేకి, అంగర, పడమర ఖండ్రిక, వెదురుమూడి గ్రామాల సర్పంచులకు, ఎంపిటిసి సభ్యులకు, పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి, ఎఎన్ఎంలకు, విఆర్‌ఒలకు శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో మండల జెఇ డివి.రాఘవులు హౌసింగ్ ఎఇ పివి.సత్యనారాయణమూర్తి ఆర్డబ్ల్యుఎస్ ఎఇ రామకష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాటిచెట్టు పడి వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి -కరప

గొర్రిపూడి గ్రామానికి చెందిన ఒక వ్యక్తిపై తాటి చెట్టు మీదపడి అక్కడికక్కడే మరణించాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇవి.. గ్రామానికి చెందిన అరివిల్లి సుబ్బరాజ మధ్యాహ్నం పొలం నుండి ఇంటికి మోటార్ సైకిల్ పై వెళుతున్నాడు. ఈ సమయంలో మంత్రాల తూము సమీపంలోకి వచ్చేసరికి రోడ్డు పక్కనే ఉన్న తాడిచెట్టు ఆకస్మికంగా సుబ్బరాజుపై పడడంతో అతని తల నుజ్జు నుజ్జు అయ్యింది. దీంతో సంఘటనలోని అక్కడికక్కడే మతి చెందాడు. మతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

క్షత్రియ పరిషత్ భవనం ప్రారంభం

ప్రజాశక్తి-ఐ.పోలవరం


పాల్గొన్న మంత్రి, ఎంఎల్ఎ

కేశనకుర్రు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కేశనకుర్రుపాలెంలో నిర్మించిన సీతారామరాజు క్షత్రియ పరిషత్ కల్యాణ భవనాన్ని ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ సమక్షంలో మంత్రి పినిపే విశ్వరూప్ శుక్రవారం ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ సీతారామ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ భవన నిర్మాణం కోసం శ్రమించిన వారికి అభినందనలు తెలిపారు. ఎం ఎల్ ఎ సతీష్ కుమార్, మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, క్షత్రియ పరిషత్ అధ్యక్షుడు గాదిరాజు వెంకట సత్యనారాయణ రాజు తదితరులు ప్రసంగించారు. క్షత్రియ పరిషత్ మాజీ అధ్యక్షుడు పిన్నమరాజు వెంకటపతి రాజు (శ్రీను రాజు), సీనియర్ జర్నలిస్ట్ పొత్తూరి సీతారామరాజు,కిమ్స్ అధినేత చైతన్య రాజు, అమలాపురం క్షత్రియ పరిషత్ అధ్యక్షుడు డిఎస్ఎన్ రాజు, పి.జగ్గప్పరాజు, తదితరులు పాల్గొన్నారు.

దావా సమను

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 176/2020

Between:
సబ్బెళ్ళ సత్యేంద్రరెడ్డి -వాది
AND
ఒగిరెడ్డి సత్యన్నారాయణరెడ్డి -ప్రతివాది

To:
ఒగిరెడ్డి సత్యన్నారాయణరెడ్డి, S/o. వెంకటరెడ్డి, 58 సంllలు, డోర్ నెం. 7-235, ఓల్డ్ టౌన్, అనపర్తి, అనపర్తి మండలం, తూ॥గో॥జిల్లా, అనపర్తి PJCJ. -ప్రతివాది

పై నెంబరు దావా గ్రంధమునకు సంబంధించి ప్రతివాది యొక్క అప్పియరెన్స్ నిమిత్తం **దివి. 29-12-2022** వాయిదాగా అయి ఉన్నది. కాబట్టి మీరు ఆరోజు **ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీ దాఖలు చేసుకోవలెను. లేని ఎడల మీకు పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)
టి.వి.నారాయణరెడ్డి
అడ్వకేట్, అనపర్తి

మహారాజశ్రీ కాకినాడ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

I.A.No.71/2022 in O.S.No.154/2022, O.S.No.154/2022

బిట్వీన్:
కొల్లూరి వెంకట రామ సుబ్రహ్మణ్యం శర్మ ...వాది
మరియు
నాళం భాస్కర వీర్రాజు ...ప్రతివాది

To:
నాళం భాస్కర వీర్రాజు,
S/o. నాళం శివారామ ప్రసాద్,
డో.నెం.2-147/3, సత్యనివాస్ కాలనీ,
సాయిబాబా గుడి దగ్గర, గంగనాపల్లి, కొవ్వాడ,
కాకినాడ రూరల్ మండలం.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీరు వాది వద్ద తీసుకున్న బాకీ వసూలు నిమిత్తం వాది పై కోర్టులో దావా వేసియున్నారు. మీ యొక్క ఆస్తిపై I.A.No.71/2022 attachment సమన్లు ఇచ్చియున్నారు. I.A. No.71/2022 లోను O.S.No.154/2022 లోను మీకు ఎన్నిసార్లు సమన్లు పంపించినను మీరు సమన్లు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు పబ్లికేషన్ ఆర్డరు వేసినారు. కావున ది.**28-12-2022**వ తేదీన పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని ఆరోజు ఉదయం **10.30** గం॥లకు హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(By Court Order)
వెలిగొట్ల శ్రీనివాస్
అడ్వకేట్, డో.నెం.4-148, వలసపాకల, కాకినాడ, సెల్: 9989749211

పాస్‌పోర్టు పోయినది

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు మండలం, శివకోడు గ్రామం, డో.నెం. 255రు కాపురస్తులు పసుపులేటి రాజు గారి భార్య పసుపులేటి ఆశ గారు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా.., నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు నెం. **S6414103ను** ది.20-11-2022వ తేదీన జిరాక్సు నిమిత్తం శివకోడు గ్రామంలో గల మా ఇంటి నుండి రాజోలు సెంటర్‌లో గల జిరాక్సు షాపుకు తీసుకొని వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

పసుపులేటి ఆశ, భర్త: రాజు, డో.నెం. 255, శివకోడు గ్రామం, రాజోలు మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. సెల్: 70753 51353

నేరాలు ఘోరాలు

షార్ట్ సర్క్యూట్‌తో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి -అయినవిల్లి

చింతనలంకలో షార్ట్ సర్క్యూట్ కారణంగా తాటాకిల్లు దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాలివి.. శుక్రవారం మధ్యాహ్న ఈదురుగాలలతో ప్రభావంతో షార్ట్ సర్క్యూట్ కారణంగా గునిపె లక్ష్మీపతి రావు తాటాకిల్లుకు మంటలు అంటుకుని తాటాకిల్లు దగ్ధమైంది. స్థానికు లు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపుచేశారు ఆ సమయంలో ఇంటిలో ఎవరు లేకపోవడంతో ప్రాణనష్టం జరగలేదు ఈ ప్రమాదంలో రూ. 2 లక్షల మేర అస్తినష్టం జరిగిందని బాధితులు విలపించారు. బాధిత కుటుంబాలకు గ్రామ సర్పంచ్ చింతల పూడి వెంకటరత్నం, వార్డు మెంబర్లు తరెట్ల నాగరాజు, నేతల త్రిమూర్తులు, నామాడి లైటస్, దాకరపు సత్యనారాయణ బాధితులను పరామర్శించారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KAKINADA

S.O.P. No.16 / 2022

(for the estate of the deceased Gunnam Kondamma alias Chantamma)

Between:
Chundru Srihari Rao
S/o. Venkanna, Hindu aged 79 yrs., D.No.69-4-23, Sarpavaram Junction, Kakinada **... Petitioner**
and
Sri Bhavani Castings Limited, Rep. by its Managing Director Sri K.V.V.Prasada Rao, Regd. Office D.No.2-144 & 145, Santhi Nagar, Kakinada **...Respondent**

పై నెంబరు వాజ్యములో పిటిషనరు అయిన చుంద్రు శ్రీహరిరావు గారి గుణ్ణం కొండమ్మ గారు **ది.03-10-2008** సం॥ తేదీన ఒక రిజిష్ట్రీ వీలునామాను వ్రాయించి కాకినాడ రిజిష్ట్రారు వారి ఆఫీసు నందు **ద.నెం.400/2008, BK-3** రిజిష్ట్రీ చేయించి **ది.21-04-2018** తేదీన మరణించి ఉండుటచే సదరు రిజిష్ట్రీ వీలునామాయే ఆఖరి వీలునామా అగుటచే సదరు వీలునామా రీత్యా ఆమె తాలూకు రెస్పాండెంట్ కంపెనీకి చెందిన **1200** షేర్‌లను ట్రాన్స్‌ఫర్ చేయుటకు వారసత్వపు సర్టిఫికెట్ ఇప్పించుటకు పై కోర్టు వారి ఎదుట వాజ్యం చేసియున్నారు.

సదరు విషయముపై ఎవ్వరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న సదరు శ్రీ కోర్టు వారి ఎదుట **ది.14-12-2022** తేదీన ఉదయం **10.30** ని॥లకు హాజరు అయ్యి ఆక్షేపణలు తెలియపరచుకోవలెనని లేనియెడల ఎట్టి ఆక్షేపణలు లేనట్లు భావించి శ్రీ కోర్టువారు తదుపరి ఉత్తర్వులు జారీ చేయుదురని శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు యావన్మంది లోకులకు తెలియజేయడమైనది.

బోయనపల్లి రాధాకృష్ణ
A.అనిల్‌కుమార్ రాజా, అడ్వకేట్స్
డో.నెం.6-1-9, జవహర్ వీధి, కాకినాడ, సెల్: 9440323951

మహారాజశ్రీ కాకినాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.A.NO. 139/2022
E.P.NO. 164/2016
O.S.NO. 169/2014

Between:
నూకల కోటేశ్వరరావు (డైడ్) & వగైరాలు
...Petitioners/Decree Holder/ Proposed Decree Holders
AND
వీలి జాన్ డేవిడ్ రాజు
...Respondent/Judgement Debtor

To: వీలి జాన్ డేవిడ్ రాజు, తండ్రి: ఎడ్వర్డ్ (వయసు 45 సం॥లు), డోరు నెం. 4-41, గంగనాపల్లి, ఇంద్రపాలెం పోస్టు, కాకినాడ రూరల్ మండలం. తూర్పు గోదావరి జిల్లా.

పై నెంబరు పిటీషనులో పిటీషనరు /డి.హెచ్.ఆర్. ది.07-05-2021న మరణించినారు. వారి తరపున వారి వారసులైన నూకల రాజేశ్వరి, పద్మనాభుని వెంకటరమణమ్మ, గొంట్ల సునీత, నూకల వెంకటసురేష్ లను పార్టీలుగా చేర్చమని పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు పిటీషనులో ఎన్ని మార్లు నోటీసులు పంపినను రెస్పాండెంట్ /Jdr అయిన మీరు నోటీసులు అందుకోకుండా కాలయాపన చేయుచూ త్రిప్పి పంపించి వేయు చున్నందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం యా ప్రకటన పూర్వకముగా తెలియ జేయునది ఏమనగా మీరు **ది.22-12-2022వ సం॥రం తేదీ ఉదయం గం॥10-30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట **స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలెను.** లేని యెడల సదరు పిటీషను మీ పరోక్షమందు తీర్మానించెదరని యిందు మూలముగా తెలియజేయడమైనది.

ఎన్.వెంకటేశ్వరరావు,
కె. మాసరరావు,
అడ్వొకేట్స్, కాకినాడ.
సెల్: 9848555169, 9440150615

దావా నోటీసు

మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా, ఆలమూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు

O.S. No. 20/2022

Between:
గణ్ణం సూర్యకుమారి, W/o. రామకృష్ణ, హిందు, వయస్సు 38 సం॥లు, గృహిణి, R/o. Door No. 14-105, దుర్గమ్మ గుడి వీధి, ఏడిద కొత్తూరు గ్రామం, మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆలమూరు J.C.J.C. -పిటీషనర్/వాది
మరియు
చిగిలిపల్లి కళ్యాణి, W/o. పైడినాయుడు, హిందు, వయస్సు 46 సం॥లు, గృహిణి, R/o. Door No. 5-9-29, తర్వాణి పేట, మండపేట, మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆలమూరు J.C.J.C. **-రెస్పాండెంట్/ప్రతివాది**

పై దావా నందు ప్రతివాది అయిన మీ నుండి తనకు రావలసిన ప్రాంసరీ నోటు బాకీ మింజువలె అసలు, వడ్డీ మరియు ఖర్చులతో సహా మీ నుండి ఇప్పించమని పై శ్రీ కోర్టు వారిని కోరుచు వాది పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో గాని శ్రీ కోర్టు వారు దావా నోటీసులు ఎన్నిమార్లు మీకు పంపినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచుండుటచే శ్రీ కోర్టు వారు ప్రతివాది అయిన మీకు ఈ ప్రకటన ద్వారా సదరు పై దావా వాయిదా తెలియజేయమని ఆర్డరు వేసియున్నారు. కావున పై దావా నందు ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 22-12-2022వ తేదీకి పై శ్రీకోర్టు వారి నందు వాయిదా వున్నది అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయమైనది. కావున మీరు సదరు వాయిదా రోజు అయిన **ది. 22-12-2022వ తేదీన ఉదయం 10.30 గం॥ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల శ్రీ కోర్టు వారికి తెలియజేసుకొనవలసినదిగా తెలియజేయడ మైనది. లేకున్నచో మీ పరోక్షమున శ్రీకోర్టు వారు తీర్మానించుతురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి)
రాజమహేంద్రవరం
ది.08-12-2022
శ్రీ మేడపాటి రవి షణ్ముఖరెడ్డి
అడ్వకేట్, అనపర్తి
శ్రీ యరమాటి వీర్రాజు చౌదరి
అడ్వకేట్, ఆలమూరు